ANN తెలుగు

Follow: @ANNTELUGU

10-01-2026

మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 16 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

హేమాహేమీల నిష్క్రమణ?

దేశ రాజకీయాల్లో సంచలన మార్పులు

ఖర్గే, శరద్ పవార్, దిగ్విజయ్ రిటైర్మెంట్

తెలంగాణ నుండి కేఆర్ సురేష్ రెడ్డి, అభిషేక్ సింగ్వీ రిటైర్

ఢిల్లీ, మహా : దేశ రాజకీయ చరిత్రలో 2026 ప్రత్యేకంగా నిలిచిపోనుంది. రాజ్యసభ నుంచి ఈ ఏడాదిలో ఏకంగా 73 మంది రిటైర్ కానున్నారు. వివరాలను రాజ్యసభ సచివాలయం పార్లమెంటరీ బులిటెన్ ద్వారా వెల్లడించింది. వీళ్లలో దశాబ్దాలుగా రాణిస్తూ.. రాజకీయ ధురంధరులుగా పేర్లున్న నేతలు కూడా ఉన్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరి, కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్ సింగ్, మాజీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ టర్మ్‌లు ముగుస్తాయి. పెద్దల సభలో ప్రతిపక్ష నేత కావడంతో ఖర్గేకు మళ్లీ అవకాశం ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఈ మధ్య ఆయన పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ జరిగింది. దీంతో అనుమానాలు నెలకొన్నాయి. మిగతా వాళ్లలో.. వయసు రీత్యా వీళ్లలో తిరిగి ఎన్నికయ్యే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి.. ఏపీ నుంచి నలుగురు ఉండగా, అందులో జూన్ 21వ తేదీన వైఎస్సార్సీపీ ఎంపీలు అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమల్ నత్వాని.. తెలుగు దేశం పార్టీ నుంచి సానా సతీష్ బాబు ఉన్నారు. తెలంగాణ నుంచి రిటైర్ కానున్న ఇద్దరు ఎంపీలు ఈ లిస్ట్‌లో ఉన్నారు. ఏప్రిల్ 9న బీఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ రిటైర్ కానున్నారు. మొత్తం 73 సీట్లలో 72 సీట్లకుగాను ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికలతో ఎన్డీఏ కూటమి స్థానాలు పెంచుకునే అవకాశం ఉందని.. మొత్తం 145 సీట్లు వరకు చేరుకునే అవకాశం ఉందని అంచనా. అలాగే.. విపక్ష ఇండియా బ్లాక్ విషయంలో మాత్రం మార్పులు చేటు చేసుకునే అవకాశం ఉందని విశ్లేషణలు చెబుతున్నాయి. ఫిబ్రవరిలో రాజ్యసభ ఎన్నికలకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేయొచ్చని సమాచారం. ఏప్రిల్లో తొలి విడత, నవంబర్‌లో రెండు విడతలలో జరిగే అవకాశం ఉంది.

టాప్ న్యూస్

ఏరిపారేస్తా..

- నా మాటలు మెత్తగా
- చేతలు మాత్రం గట్టిగా
- పవన్ కళ్యాణ్ వార్నింగ్

02

వివాదాలు ముగిశాయన్న అజిత్ పవార్

- నేడు ఒకే వేదికపై సుప్రియా, అజిత్

03

విజయ్ మూవీకి మరో షాక్

- జనవరి 21 దాకా విడుదల లేనట్లే

02

ట్రంప్‌కు మోదీ ఫోన్ చేస్తేనే

ట్రేడ్ డీల్

నిరాకరించడం వల్లే లేట్

అమెరికా మంత్రి సంచలన వ్యాఖ్యలు

మహా: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్ చేయకపోవడం వల్లే భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరలేదని అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌అమెరికా ట్రేడ్ డీల్ చర్చల సమయంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2లో

చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా..

- జలవివాదాలు మనమే పరిష్కరించుకుందాం
- ఏపీ ఒక అడుగు వేస్తే, తెలంగాణ పది అడుగులు వేస్తుందన్న సీఎం రేవంత్ రెడ్డి
- నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన లేదు
- అమరావతికి హైదరాబాద్ సహకారం అవసరం
- కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టొద్దు
- సుజెన్ మెడికేర్ యూనిట్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

2లో

ఎమ్మెల్యేలకు కార్పొరేషన్ బోనాంజా

ఎనిమిది మందికి లక్కీ ఛాన్స్

హోదా పెంచేందుకు సీఎం డిసైడ్

జీఎంఆర్, మేఘారెడ్డి, పాయం, వేముల వీరేశం, భూపతిరెడ్డి లకు ఛాన్స్

పర్ణికారెడ్డి, రామచంద్రనాయక్ లకు కూడా కీలక పదవులు దక్కే అవకాశం

పాలమూరు నేతలకు పదవుల పంట

డిప్యూటీ స్పీకర్ గా జంపింగ్ ఎమ్మెల్యే?

హైదరాబాద్, మహా: కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బంపర్ బొనాంజా దక్కనుంది. పార్టీకి చెందిన ఎనిమిది నుండి పదిమంది ఎమ్మెల్యేలకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్ సీఎం ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. తాజాగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఎస్సీ సెల్ ఛైర్మన్ పదవి దక్కగా, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు ఎస్టీ సెల్ ఛైర్మన్ పదవిని అప్పగించారు. కాగా జిల్లాల నుండి ఎమ్మెల్యేలకు, ముఖ్యనేతలకు పదవులుఅప్పగించాలని సీఎం యోచనగా తెలుస్తోంది. త్వరలో 20కు పైగా కార్పొరేషన్ పదవులతో జాబితా రానున్నట్లు తెలుస్తోంది. పాలమూరు నేతలకు ఈ సందర్భంగా పదవుల పంట పండనున్నట్లు తెలుస్తోంది. పాలమూరు ఎమ్మెల్యేలు జీ.మధుసూధన్ రెడ్డి, మేఘారెడ్డిలకు కార్పొరేషన్ పదవులు దక్కనుండగా, పర్ణికకు కూడా ప్రాధాన్యం పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్ గా గతంలో ఎంపిక చేసిన రామచంద్రనాయక్ కు దానికి బదులు కీలక కార్పొరేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. డిప్యూటీ స్పీకర్ గా కాంగ్రెస్ లో చేరిన ఓ ఎమ్మెల్యేకు ఇస్తే ఎలా ఉంటుందని హైకమాండ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. పార్టీ మారిన పదిమందిలో గాంధీకి ఇప్పటికే పీఏసి ఛైర్మన్ పదవి దక్కగా, మరో ఎమ్మెల్యేకు డిప్యూటీ స్పీకర్ ఇచ్చే అంశంపై పరిశీలన జరుపుతున్నట్లు తెలిసింది. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు ఇచ్చే సంప్రదాయం కూడా గతంలో ఉంది. దీనిని అడ్వాంటేజ్ గా తీసుకునే అవకాశమున్నట్లు చర్చ జరుగుతోంది.



భూపతిరెడ్డి, పాయంలకు ఛాన్స్

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేకు కూడా కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రమోషన్ ఇవ్వాలని సీఎం డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. పాయం ఆదినుండి మంత్రి పొంగులేటి వెన్నంటి ఉన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు కూడా ప్రమోషన్ దక్కే సూచనలు ఉన్నాయి. ఆయనకు కీలకమైన కార్పొరేషన్ లేదా విప్ దక్కే అవకాశాలున్నట్లు సమాచారం. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు పరిగణనలోకి తీసుకుని నియోజకవర్గాల్లో బలమైన నేతల పలువురికి కీలక కార్పొరేషన్ దక్కే అవకాశాలున్నాయి. మునిసిపల్ ఎన్నికలు ముగియగానే.. కీలక పదవుల భర్తీ చకచకా జరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కార్పొరేషన్ పదవులు, మంత్రివర్గ విస్తరణ అంతా చకచకా జరిగే అవకాశాలున్నాయి.

రాడ్ సాబ్

ప్రభాస్ ఫ్యాన్స్‌కు షాకిచ్చిన మారుతి

టాలీవుడ్ సంక్రాంతికి పెద్ద ఫ్లాప్ తో స్వాగతం

2లో

మహా: ప్రభాస్ ఫ్యాన్స్ కు దర్శకుడు మారుతి బిగ్ షాకిచ్చాడు. సినిమా నచ్చకుంటే విల్లా నెం.17, కొల్లా లక్సూరియా కొండాపూర్ కు రమ్మంటూ మారుతి ముందే అభిమానులకు చెప్పగా, అడ్రస్ తెలిసిన ఫ్యాన్స్ నుండి మారుతి ఎలా బయటపడుతాడోనని సినిమా అభిమానులు అంటున్నారు. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ భారీ అవకాశమిస్తే మారుతి పూర్తిగా దుర్వినియోగం చేశాడని, సినిమా రిజల్ట్ ముందే తెలిసే మారుతి ప్రెరిలీజ్ ఫంక్షన్ లోనే ఏడ్చేశాడని రివ్యూయర్లు అంటున్నారు. టాలీవుడ్ సంక్రాంతికి భారీ ప్లాఫ్ తో మారుతి స్వాగతం పలికాడని, అన్నీ ఉన్నా ఆయనకు నచ్చిందే పరమరాడ్ మూవీ తీసి చూపించాడని అభిమానులు ఫైరవుతున్నారు.

కరీంనగర్ కు ఆయుష్ మంజూరు

పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసిన కేంద్రం

ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి

రూ.15 కోట్లతో 50 పడకల ఆసుపత్రికి కేంద్రం ఆమోదం

రూ.7.5 కోట్ల నిధులు విడుదల

ఆయుష్ సేవల్లో ఉత్తర తెలంగాణకు కీలకం కానున్న కరీంనగర్

హైదరాబాద్, మహా : ఉత్తర తెలంగాణ ప్రజలకు.ముఖ్యంగా కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభ వార్త. ఈ ప్రాంతానికి ఆయుష్ (ఆయుర్వేదం, యోగా నేచురోపతి, యునాని, సిద్ద, హోమియోపతి) ఆసుపత్రి రాబోతోంది. కరీంనగర్ లో 50 పడకల 'ఆయుష్' ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. అల్లోపతి మందులతో సైడ్ ఎఫెక్ట్స్ ఉండే అవకాశాలుండటంతో ఈ ప్రాంత ప్రజలు గత కొంత కాలంగా ఆయుర్వేదం, హోమియోపతి చికిత్సవైపు మొగ్గు చూపుతున్నారు. ఇటీవల కాలంలో వీటికి ఆదరణ కూడా బాగా పెరిగిపోయింది.

మిగతా 2లో



ఇక ఆర్‌టీఓ ఆఫీస్‌తో పనిలేదు

షోరూమ్ వద్దే 'వెహికల్' రిజిస్ట్రేషన్.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, మహా : కొత్తగా కొనుగోలు చేసే వాహనాలన రిజిస్ట్రేషన్ ప్రకియ మరింత సులభతరం కానుంది. ఆర్టీవో కార్యాలయానికి వెళ్లకుండానే... డీలర్ షో రూమ్ వద్దనే రిజిస్ట్రేషన్ చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చాలా సులభంగా డీలర్ షోరూమ్ వద్దనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఈ మేరకు వెసులుబాటు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను 15 రోజుల్లో పూర్తి చేయాలని రవాణాశాఖ ఆదేశాలిచ్చింది. గతంలో వాహన కొనుగోలుదారులు తాత్కాలిక రిజిస్ట్రేషన్‌ను (టీఆర్) డీలర్ వద్ద చేసుకునే వారు. శాశ్వత రిజిస్ట్రేషన్‌కు ఆర్టీఏ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది.

తప్పనున్న తిప్పలు

ఈ క్రమంలో ఆర్టీవో కార్యాలయాల వద్ద కొందరు డబ్బులు దండుకునే పనిలో ఉంటున్నారు. రిజిస్ట్రేషన్ ప్రాసెస్ కోసం ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ డబ్బులను తీసుకుని పని పూర్తి చేస్తున్నారు. డీలర్లతో పాటు ఆర్టీవో అధికారులతో ఒప్పందాలు కుదుర్చుకుని మరీ పని కానిస్తున్నారు. పైగా ఆర్టీవో కార్యాలయాల్లో కూడా ముడుపులు ఇస్తేనే పనులు అవుతున్నాయన్న విమర్శలు కూడా ఉన్నాయి. వీటన్నింటిపై ఫోకస్ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవస్థలకు చెక్ పెట్టాలని గత కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. కొద్దిరోజుల కిందటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాలపై సమీక్ష నిర్వహించారు. రవాణాశాఖ అధికారులకు కూడా కీలక ఆదేశిలిచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సంస్కరణలు తీసుకొచ్చే దిశగా రాష్ట్ర రవాణాశాఖ అడుగు ముందుకేసింది.

మిగతా 2లో